తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
29 జూలై 2025
పేజీలు : 10



# బలవంతపు సేకరణ ఆపండి

### భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం చెల్లించాలి

### కలెక్టరేట్ ముట్టడికి కదం తొక్కిన భూ నిర్వాసితులు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంకు భూసేకరణ చేస్తున్న ప్రభుత్వం రైతుల చేత బలవంతంగా ప్రలోభాలతో మోసంతో భూ సేకరణ చేయవద్దని 2013 భూ సేకరణ చట్ట ప్రకారం న్యాయమైన పరిహారం అంది ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ డిమాండ్ చేశారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్క్ నుంచి భూ నిర్వాసితులు పట్టణ కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరారు. అయితే శాసనపల్లి రోడ్డులో పోలీసులు అడ్డుకోవడంతో అక్కడే రోడ్డుపై బైఠాయించి మూడు గంటల పాటు రాస్తారోకో

మిగతా 10లో..



# మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో జులై 28 జనంసాక్షి**

విద్యార్థులు, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపి పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగంపై వార్తలు విన వస్తున్నాయని, యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా లైన్ డిపార్ట్మెంట్‌లు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తద్వారా వనపర్తి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చి దిద్దడమే లక్ష్యమని చెప్పారు.మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీసు, ఎక్సైజ్, ఔషధ తనిఖీ, విద్య, వైద్యశాఖలు, అటవీ శాఖ, వ్యవసాయ, రవాణాశాఖ అధికారులు సమన్వయంతో పని చేసి నిర్మూలనకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి సాగును చేస్తే కఠిన చర్యలు తప్పవని, వ్యవసాయ శాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. యాంటీనార్కటిక్స్ బ్యూరో డిఎస్పి బుచ్చయ్య మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలన దిశగా తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సంబంధిత ఎన్ కార్డ్ వాట్సాప్ గ్రూపులో తెలియజేయాలని చెప్పారు. జిల్లాలో గంజాయి సాగు జరగకు ండా నిఘా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి జిల్లాకు రవాణా జరగకుండా అన్ని చెక్ పోస్టులపై నిఘా పెంచాలన్నారు.

మిగతా 10లో..

# పాఠశాల భవనం నిర్మించాలంటూ విద్యార్థుల బహిష్కరణ

- శిథిల పాఠశాలను పునర్నిర్మించాలని సంతకాల సేకరణ
- కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం ఇస్తామంటున్న గ్రామస్తులు



**సంగారెడ్డి, జూలై 28 (జనం సాక్షి)**

శిథిలావస్థకు చేరుకున్న సదాశివపేట మండలంలోని నాగులపల్లి ప్రాథమిక పాఠశాలను నూతన భవనం నిర్మించాలంటూ సోమవారం విద్యార్థులు గ్రామస్తులతో కలిసి తరగతులకు బైకాట్ చెప్పి బయటకు వచ్చారు. ఉదయం గ్రామస్తులు గ్రామ పంచాయతీ ఆవరణలో సమావేశం నిర్వహించారు. పాఠశాల శిథిలావస్థ గూరించి ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అందరం కలిసి పాఠశాల నూతన భవనం నిర్మించాలంటూ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేయాలని సంతకాల సేకరణ నిర్వహించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాఠశాల నుండి విద్యార్థులను ఇంటికి పంపించారు. సంబంధిత అధికారులు

మిగతా 10లో..



# బంజరలో దారుణం

### అత్తను కత్తులతో హత్య చేసిన అల్లుడు

**చేర్యాల జులై 28 (జనంసాక్షి):** రోజు రోజుకు సమాజం ఎటుపోతుందో తెలియని పరిస్థితి చిన్న చిన్న వివాదాలకు క్షణికావేశంలో చంపుకునే వరకు వెళ్తున్నారు. అలాంటి ఘటననే మద్దూరు మండలం మర్మాముల గ్రామ పంచాయతీ శివారులోని బంజరలో సోమవారం చోటు చేసుకుంది. పిల్లను ఇచ్చిన అత్తనే అల్లుడు హత్య చేశాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జంగిలి వజ్రమ్మ (50) తన కూతురు భవానిని మద్దూరు మండలం ధర్మారం గ్రామానికి చెందిన జక్కుల మహేష్ కి ఇచ్చి వివాహం చేశారు. మహేష్, భవాని హైదరాబాద్ లో పని చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. ఇటీవల వారి ఇద్దరి మధ్య గొడవలు తలెత్తడంతో వారం క్రితం మద్దూరు పోలీస్ స్టేషన్‌లో

మిగతా 10లో..

# నేడు జిల్లాలో సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, జూలై 28 (జనం సాక్షి):**

జిల్లాలో సమాచార హక్కు చట్టం కమిషనర్లు మంగళవారం పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటనపై కలెక్టర్ మాట్లాడుతూ 29-07-2025 మంగళవారం సమాచార హక్కు చట్టం, 2005 కింద) కలెక్టరేట్లో సమావేశం నిర్వహించడానికి జిల్లా పర్యటనకు డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, ఐఎఫ్ఎస్ (రిటైర్డ్) - రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్, పి.వి. శ్రీనివాసరావు, శ్రీమతి మొహ్సినా పర్వీన్ రాష్ట్ర సమాచార కమిషనర్, శ్రీ దేశాల భూపాల్ రాష్ట్ర సమాచార కమిషనర్, శ్రీ బోరెడ్డి అయోధ్య రెడ్డి రాష్ట్ర సమాచార కమిషనర్, శ్రీమతి వైష్ణవి మేర్ల రాష్ట్ర సమాచార కమిషనర్ ఉదయం 09.30 హైదరాబాదు నుండి రోడ్డు మార్గం ద్వారా మెదక్ జిల్లా కలెక్టరేట్‌కు ఉదయం 11.00 గం. చేరుకుంటారని తెలిపారు. ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు జిల్లాలోని పిఐఒలతో సమావేశం. ఆర్‌టిఐపై ప్రజెంటేషన్, కేస్ స్టడీస్ గురించి చర్చిస్తారు. మధ్యాహ్నం 2.30 నుండి 4.30 వరకు జిల్లాలోని సంబంధిత కమిషనర్ల పరిధిలోని పి.ఐ.ఓ.లతో (కలెక్టరేట్) వివిధ హాళ్లలో అప్పీళ్లు / ఫిర్యాదులపై విచారణలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో జులై 28 జనంసాక్షి**



అనారోగ్యాన్ని గురై మెరువైన వైద్యం చేయించుకునేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేయూత నందించారు. రూ. 1,50,000 విలువగల ఎల్‌ఓసిని మంజూరు చేయించి వారి కుటుంబానికి అండగా నిలబడ్డారు. వనపర్తి మండలం కడుకుంట గ్రామానికి చెందిన గొడుగు వెంకటయ్య గత కొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యారు. వారికి మెరుగైన వైద్యం అందించేందుకు తమకు సహాయ సహకారాలు అందించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిని కోరగా అందుకు స్పందించినాయన ప్రభుత్వ పరంగా రూ. 1,50,000 ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. ఈ క్రమంలో మంజూరైన ఎల్వసినీ సోమవారం హైదరాబాదులోని మాదాపూర్‌లో గల కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## లైట్ల ఏర్పాటును ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత



**జడ్చర్ల, జులై 28 (జనం సాక్షి):** మున్సిపాలిటీ పరిధిలో రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి నుండి రాత్రి సమయాలలో వెళ్లే ప్రజల ఇబ్బందుల దృశ్య లైట్ల ఏర్పాటుకు మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి 8 లక్షల రూపాయలు కేటాయించి సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక, కౌన్సిలర్లు నంద కిషోర్ గౌడ్, ఉమా శంకర్ గౌడ్, రమేష్, ఉమాదేవి, కుమ్మరి రాజు, ప్రశాంత్ రెడ్డి, సతీష్, రహీం, నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా అందించాలి : తాసిల్దార్ రాజు

**శ్రీరంగాపూర్ జూలై 28 (జనం సాక్షి)**

రైతులకు యూరియా కొరత లేకుండా అందించాలని తాసిల్దార్ రాజు అన్నారు. శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఉన్న ఫర్టిలైజర్ షాపులను సోమవారం మండల అధికారులు తాసిల్దార్ రాజు, ఎస్సై రామకృష్ణ, ఏఓ హైమావతి, మండల కేంద్రంలో ఉన్నఫర్టిలైజర్ షాపులను తనిఖీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా యూరి యా కోసం ఆ దైర్యపడవద్దని రైతులకు కావాల్సినటువంటి యూరియా అందుబాటులో ఉన్నదని,ఫర్టిలైజర్ షాపులు ప్రతి షాపు వద్ద యూరియా యొక్క స్టాక్ పాయింట్ బోర్డులు వివరాలను నమోదు చేసి ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రాజు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామకృష్ణ అగ్రికల్చరల్ అధికారి హైమావతి తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ అడ్మిషన్‌లో జీవో నెంబర్ 33 అమలు చేయాలి

## జిల్లాల కలెక్టర్లకు విద్యార్థుల తల్లిదండ్రుల వినతి



**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూలై 28 (జనంసాక్షి):** మెడికల్ అడ్మిషన్ లో స్థానికత కోసం తీసుకువచ్చిన జీవో నెంబర్ 33ను కచ్చితంగా అమలు చేసి తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు న్యాయం చేయాలని అప్పుడే తెలంగాణ ఆత్మగౌరాణి కాపాడిన వాళ్ళం అవుతామని ఎంబిబిఎస్/బిడిఎస్ సీట్లు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుప్రీంకోర్టును కోరుతూ వివిధ జిల్లాల కలెక్టర్లకు విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. తెలంగాణాలో మెడికల్ అడ్మిషన్లో గతంలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడి యట్ సెకండ్ ఇయర్ వరకు ఉన్న 7 సంవత్సరాలలో ఏవైనా నాలుగు సంవత్సరాలు తెలంగాణలో చదివిన వారిని లోకల్గా పరిగణించేవారు. దీని వల్ల ఇతర రాష్ట్రాల విద్యార్థులు తెలంగాణాలో చదవకపోయిన 6,7,8,9 తరగతులు చదివినట్లు తప్పుడు స్టడీ సర్టిఫికెట్లు పెట్టి మన తెలంగాణలో మెడికల్ అడ్మిషన్స్ తీసుకున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది.దీని వల్ల తెలంగాణ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని, తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేయాలని విశాల దృకృతంతో జి ఓ.33 ని తీసుకురావడం జరిగింది.దీనిని గత సం.ఎల 2024-2025 అడ్మిషన్స్ సమయంలో కొంతమంది కోర్టుకు వెల్లడం హైకోర్టు,సుప్రీం కోర్టులలో జి ఓ.33 గురించి వాదనాలు జరిపించారు. చివరి దశలో అడ్మిషన్స్ ప్రక్రియ ఆలస్యం అవుతుందన్న కారణంతో కోర్టుకు వచ్చిన అందరిని నీట్, యు జి 2024 కౌన్సిలింగ్ కి అనుమతిస్తామని మిగిలిన వారికి జి ఓ.33 ని వర్తింప జేస్తాము అని చెప్పి అడ్మిషన్స్ ప్రక్రియను కొనసాగించారు. ఈ జీవో.33 ప్రకారం స్థానికేతరులుగ పరిగణించబడే 135 మంది కోర్టుకు పోవడం వల్ల తెలంగాణ ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ అభ్యర్థులలో దాదాపు 86-మంది ఏ క్యాటగిరిలో ఎం బిబిఎస్ సీట్లు పొందారు.కొంతమంది బి క్యాటగిరిలో కొంతమంది ఎంబిబిఎస్ లలో జయిన్ అయినారు. అంటే దాదాపు 120 కి పై బడిన తెలంగాణా మెడికల్ సీట్లు తెలంగాణేతరులు పొందారు. పొందిన వారిలలో ఒక్క తరగతి కూడా తెలంగాణాలో చదువని వారు, ఇతర రాష్ట్రాలలో దేశాలలో చదివిన వారు కూడా ఉన్నారు. ఇది నిజంగా తెలంగాణా విద్యార్థులకు అన్యాయం.ఈ సం 2025-26 మెడికల్ అడ్మిషన్లలో జి ఓ.33 తప్పకుండ అమలు చేస్తారని తెలంగాణ నుండి నీట్ ఎగ్జామ్ రాసిన తల్లి తండ్రిలుగా మేమే భావించాము. కానీ ప్రస్తుతం ఈ అంశం మళ్లీ హైకోర్టు,సుప్రీం కోర్టులలో విచారణ జరుగుతుంది.

దయచేసి ఏ ఉద్దేశంతో అయితే తెలంగాణ విధ్యార్థుల భవిష్యత్ కోసం జి ఓ.33 ని తీసుకువచ్చారో కే ఎన్ ఆర్ యు హెచ్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కోర్టుల అనుమతితో తప్పకుండ జి ఓ.33 అమలు అయ్యేలా చూడాలని, తెలంగాణా విద్యార్థులకు న్యాయం చెయ్యాలని కోరుతున్నాము జీవో నెంబర్ 33 అమలుతోనే తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేకూరుతున్నదని కచ్చితంగా రేపు నిర్వహించే నీట్ అడ్మిషన్లు జీవో నెంబర్ 33 అమలు చేసి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కాపాడాలని ని ఎంబిబిఎస్, బిడిఎస్ సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుప్రీంకోర్టును కోరుతూ ఆయా జిల్లా కలెక్టర్లకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వినతి పత్రాలను అందజేశారు.

## గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన



**మక్తల్, జూలై 28 (జనంసాక్షి)**

ఉట్కూరు మండలంలోని పెద్ద జట్రం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, కవితలు మాట్లాడుతూ విద్యా ర్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షి టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అలాగే తమకు తెలిసిన వాళ్ళుగా, సొంతంగా ఉండి అమ్మాయిలను అనేక రకాలుగా మోసం చేస్తున్నారని వారు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. సెల్ ఫోన్‌లో అశ్లీలంగా, ఫోటోలు వీడియోలు చూపించడం పిల్లలు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. జిల్లా పరిధిలో ఎవరైనా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌కు పాల్పడితే, వేధిస్తే నారాయణపేటపేట షీ టీం సెల్ నంబర్ 8712670398కి లేదా డయల్ 100, 112కి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు చెనప్ప, జ్యోతి, కవిత, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఏఎస్ఐ సురేందర్ బాబు**

**కృష్ణ, జులై 28 (జనం సాక్షి):**



ప్రజలు సైబర్ నేరాలు,దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ సురేందర్ బాబు అన్నారు. కృష్ణ రైల్వే స్టేషన్లో సురేందర్ బాబు ఆధ్వర్యంలో సోమవారం ప్రజలకు, ప్రయాణికులకు సైబర్ నేరాలు, ట్రైన్లో ప్రయాణించేటప్పుడు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాగే వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ సురేందర్ బాబులి మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోస పూరిత ఆశలకు గురికారాదని లాటరీ తగిలిందని, తక్కువడ్డికి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్‌లు వచ్చాయని, తక్కువ రేట్‌కి వాహనాలు దొరుకుతాయని, ఎవరైనాపై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్‌లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదనీ సూచించారు. మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే ట్రైన్లో ప్రయాణం చేసేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, లగేజ్ బ్యాగులు విలువైన వస్తువులు, డబ్బులు, కిటికీల దగ్గరకు కూర్చున్నప్పుడు బంగారు గొలుసులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పోలీసులు, ప్రజలు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నాగదేవతల పునఃప్రతిష్ఠాపన



**మాగనూర్(జనం సాక్షి) :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఆవరణలో సోమవారం నాగుల చవితి పురస్కరించుకొని నాగ దేవతల పునర్ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. వేద మంత్రాల మధ్య శాస్త్రోక్తంగా నాగదే వతలను ప్రతిష్టించి వేద పండితులు కిష్టయ్య చారి సంప్రోక్షణ చేసి పూజ కార్య క్రమాలు నిర్వహించారు. ఈ ప్రతిష్టాపన వేడుకల్లో ఆలయ పూజారి ప్రభు, ఆలయ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్ కోశాధికారి కే కృష్ణయ్య,, ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్, మాజీ సర్పంచ్ పెద్దింటి రాజు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఉజ్జల్లి వెంకటయ్య, గ్రామస్తులు కమ్మరి దేవేంద్రప్ప, మ్యాకలి నరేష్, శరణప్ప పాల్గొన్నారు.

# ప్రాథమిక అంశాలపై పట్టు.. విజయానికి తొలి మెట్టు

**గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సెయింట్ వ్యవస్థాపకుడు డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి**

**పటాన్చెరు జూలై 28 (జనంసాక్షి)**
ప్రాథమిక అంశాలపై మంచి అవగాహన ఏర్పరచుకుని, వాటిపై పట్టు సాధించడం విజయానికి తొలి మెట్టుగా సెయింట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ బీ.వి.ఆర్. మోహన్ రెడ్డి అభివర్ణించారు. 'ఇంజనీరింగ్ ఒక మెరుగైన భవిష్యత్తు: ఆవిష్కరణ, బాధ్యత, ఉద్దేశం' అనే అంశంపై సోమవారం హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ తొలి ఏడాది బీటెక్ విద్యార్థులను ఉద్దేశించి ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. విద్యార్థుల ప్రేరణ కార్యక్రమం-2025లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డి మాట్లాడుతూ విజయానికి ఆరు సూత్రాలున్నాయని, అవి ప్రాథమిక అంశాలపై పట్టు సాధించడం, ఆసక్తిగా ఉండడం, అర్థవంతమైన స్నేహాలను నిర్మించుకో వడం, నిర్భయంగా ప్రయోగాలు చేయడం, మెంటార్ల నుంచి మార్గదర్శనం పొందడం, ప్రపంచ పరిణామాల గురించి తెలుసుకోవడంగా ఆయన వివరించారు. రాబోయే 40 సంవత్సరాలలో భారతదేశం, లేదా ప్రపంచం ఎలా ఉంటుందో ఊహించమని కోరుతూ, సాంకేతిక మార్పు యొక్క అపూర్వమైన వేగాన్ని డాక్టర్ రెడ్డి ప్రముఖంగా ప్రస్తావించారు. సాంకేతికత వేగవంతం అవుతోందని, తనను తాను విస్తరించుకుంటూ సర్వవ్యాప్తి చెందుతోందని, ఇది భవిష్యత్తును రూపొందించుకోవడానికి విద్యార్థులకు అపారమైన అవకాశాలను సృష్టిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా నాలుగు కీలక సాంకేతిక స్తంభాలను నొక్కి చెప్పారు. కంప్యూటింగ్, నిల్వ - వేగంగా, చిన్నదిగా, చౌకగా మారడానికి అవి నిరంతరం వృద్ధి చెందుతున్నాయని అన్నారు. కమ్యూనికేషన్ - 5జీ వంటి పురోగతులతో తక్షణ కనెక్టివిటీని అనుమతిస్తోందని చెప్పారు. సెన్సార్లు - దేవుడు మనుషులకిచ్చిన ఐదు ఇంద్రియాలైన చూడటం, అనుభూతి చెందడం, రుచి చూడటం, వాసన చూడటం, వినడం వంటి మానవ సామర్థ్యాలను ప్రతిబింబించడానికి, అధిగమించడానికి యంత్రాల ను శక్తివంతం చేయడం జరుగుతోందన్నారు. ఇక అల్గోరిథంలు, కృత్రిమ మేధస్సు (ఏఐ) వాస్తవ-సమయ డేటాను కార్యాచరణ మేధస్సుగా మారుస్తోందని డాక్టర్ రెడ్డి వివరించారు. విద్యార్థుల ప్రశ్నలకు డాక్టర్ మోహన్ రెడ్డి బదులిస్తూ, తన వ్యవస్థాపక ప్రయాణాన్ని ఆరంభించడానికి 1991లో వచ్చిన ప్రపంచీకరణ, సరళీ కరణ వంటివి ఉపకరించాయన్నారు. విశ్వాసం ఉన్నచోటే విజయవంతమైన చర్చలకు వీలుంటు ందని చెప్పారు. మన దేశం ఎప్పటికైనా అసలు పరికరాల తయారీదారు (ఓ.ఈ.ఎం)గా అవుతుందా అన్న ప్రశ్నకు, భారతదేశం దానిని సాధించి తీరు తుందని డాక్టర్ రెడ్డి ఎంతో ధీమాగా, ఆత్మ విశ్వాసంతో బదులిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నా లజీ డైరెక్టర్ - కోర్ ఇంజనీరింగ్-డీన్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి డాక్టర్ మోహన్ రెడ్డిని సత్కరించగా, గీతం తొలి ఏడాది సమన్వయకర్త ప్రొఫెసర్ పి.త్రినాథరావు ఆయనకు సహకరించారు.









# నేడు పటాన్చెరులో రేషన్ కార్డుల పంపిణీ

**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ అందిస్తాం : ఎమ్మెల్యే జీఎంఆర్**

**పటాన్చెరు జూలై 28(జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పటాన్చెరు నియోజకవర్గంలో ఈనెల 29వ తేదీన పటాన్చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ అంశంపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వరూప, ఆయా మండలాల తహసిల్దారులు, రేషన్ డీలర్ల ప్రతినిధులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్పూర్, పటాన్చెరు, రామచంద్రపురం రెవెన్యూ మండలాల పరిధిలో నూతన రేషన్ కార్డుల కోసం 9414 దరఖాస్తులు రాగా.. అర్హులైన 2096 దరఖాస్తులు ఆమోదించినట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని.. అర్హులైన ప్రతి ఒక్కరూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను ఆదేశించారు. లబ్ధిదారులందరూ హాజరయ్యేలా ఆయా మండలాల తహసిల్దార్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, ఆయా మండలాల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# దేవులపల్లి రమేశ్ కు అక్షర కణిక పురస్కారం

**నంగునూర్, జూలై 28(జనం సాక్షి)**
నంగునూరు మండల కేంద్రానికి చెందిన బీసీ గురుకుల ఎంజేపీ తెలుగు అతిధి ఉపాధ్యాయుడు, దేవులపల్లి రమేశ్‌కు అక్షర కణిక పురస్కారం లభించింది. హైదరాబాద్ డి.ఐ.ఎమ్.సి డాన్స్ స్టూడియోలో కణిక సాహిత్య సామాజిక సేవ, విద్యారంగ వేదిక, కణిక ఆత్మీయ కలయిక సందర్భంగా సాహిత్య సేవలు అందిస్తున్నందుకు గాను, కణిక వ్యవస్థాపక అధ్యక్షులు కులకర్ణి రమాదేవి,ద్యాసం సేనాధిపతి, కణిక ప్రధాన కార్యదర్శి విజయ కుమారి, పొర్ల వేణుగోపాల్ చేతులు మీదుగా కవి,రచయిత దేవులపల్లి రమేశ్ ను అక్షర కణిక పురస్కారంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రచయిత దేవులపల్లి రమేశ్, మాట్లాడుతూ. తన సేవలను గుర్తించి అక్షర కణిక పురస్కారం ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మన తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం మనందరి మీద ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కణిక సభ్యులు, సత్యనీలిమ, వరలక్ష్మి, సుధా కొలచన,గిరిజ రాణి, సాయి ప్రవంతి జాదవ్, కృష్ణకుమారి, భరద్వారాజ్, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ



**జడ్చర్ల, జూలై 28 (జనం సాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని 4 వార్డు శివాజీ నగర్ కు చెందిన దేవికి మంజూరైన ఇంది రమ్మ ఇళ్లు నిర్మా ణానికి సోమవారం మున్సి పల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ప్రొసీడింగ్ అందించి, ముగ్గు పోయించి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఉమాదేవి, నాయ కులు మీనాజుద్దీన్, నర్సింలు, ఇంది రమ్మ కమిటీ సభ్యులు రాఘవేందర్, బాల క్రిష్ణ, మధుసూదన్ రెడ్డి, వార్డు ఆఫీసర్ అంజి, కృష్ణయ్య, మల్లికార్జున్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేయాలి



**- మదనాపూర్ ఎంఈఓ షేక్ ఫరూక్ హుస్సేన్**

**వనపర్తి,జూలై28(జనంసాక్షి):**
మండలంలోని ఉపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులు నిర్వహిస్తూ విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేయాలని మదనాపురం మండల విద్యాధికారి షేక్ ఫరూక్ హుస్సేన్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. విద్యార్థులకు గుణాత్మక విద్య లభించేటట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.సోమవారం స్థానిక మండల వనరుల కేంద్రం (ఎంఆర్సీ)లో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబాటల్లో చేరిన విద్యార్థుల వివరాలు ఆన్లైన్ ద్వారా పూర్తి చేయాలని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు. విద్యార్థులందరికీ ఇప్పటికే వర్కు బుక్కులు, నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు ఒక జత యూనిఫాం కూడా పంపిణీ చేయడంజరిగిందని, రెండవ జత యూనిఫామ్ త్వరలోనే పంపిణీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు, మద్దిలేటి, లక్ష్మీనారాయణ గుప్తాతో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**కల్వకుర్తి జూలై28 (జనం సాక్షి) :** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని వంగూరు మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన రైతు మల్లారెడ్డి ఎద్దు విద్యుత్‌షాక్‌తో మృతి చెందింది. సమీపంలో వ్యవసాయ పొలంలో 3ఫేస్ కరేంట్ షాక్‌తో ఎద్దు మృతి చెంది ందని సుమారు 1,00000 రూపా యల ఎద్దు చనిపోవడం రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# బహుముఖ ప్రజ్ఞాశాలి మల్యాల దేవీప్రసాద్

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి,జూలై28(జనంసాక్షి):** ఉర్దూ,హిందీ,తెలుగు భాషల్లో రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తున్న మల్యాల దేవీప్రసాద్ బహుముఖ ప్రజ్ఞాశాలియని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కితాబునిచ్చారు. వనపర్తి జిల్లా పరిధిలోని శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన మల్యాల దేవి ప్రసాద్ రచించిన "మెదకు మండల సాహిత్య చరిత్ర"అనే కవితా సంపుటిని గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి ప్రముఖ కవి, రచయిత వనపట్ల.సుబ్బయ్య సోమవారం ఆయన స్వగృహంలో అందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ వనపర్తి ప్రాంతానికి చెందిన మల్యాల దేవి ప్రసాద్ ఉర్దూ,హిందీ,తెలుగు భాషలో మహా పండితులని, సాహిత్య, చరిత్ర రచనలో మంచి నైపుణ్యం కలిగి ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలను మనకు అందించారని కొనియాడారు. సంఘ సంస్కర్త కావడమే కాకుండా, సాంఘీక సాంస్కృతిక రంగాలలో విశేష కృషి చేశారని అన్నారు. మెదకు మండల సాహిత్య చరిత్ర రచయితకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,ప్రముఖ కవులు, సాహితీ ప్రియులు బలరాం, వనపట్ల సుబ్బయ్య,శివశంకర్ గౌడ్, ఉపాధ్యాయులు కిరణ్, గౌడ్ నాయక్,చిట్యాల రాము, సాయి ప్రసాద్, వడ్డే శ్రీనివాసులు,అంజి నాయుడు,తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా వైద్యాధికారికి ఘన సన్మానం

**సంగారెడ్డి, జులై 38 (జనం సాక్షి)**
నూతనంగా ఇంచార్జి జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ నాగ నిర్మలకు పబ్లిక్ హెల్త్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ( ఐఎన్టియుసి - 3194) నాయకులు జిల్లా అధ్యక్షులు ఎస్. గుండయ్య జిల్లా కార్యదర్శి ఈర్నా భాస్కర్ రావు, సంఘ నాయకులు జొన్నాడ మల్లేశం, జి. స్వరూప, బసంత్ రావు, ముంతాజ్ అహ్మద్, విశ్వాస్ కుమార్, పి.ఎస్ రఘు, సల్ల శ్రీనివాస్, లక్ష్మినారాయణ, ప్రభాకర్, రత్న కుమారి, కిషన్ నాయక్, సుగుణాకర్, రాజేందర్ రెడ్డి, మన్మోహన్ లు శాలువా బొకేతో ఘనంగా సన్మానించారు.

## పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ**




**సదాశివపేట జూన్ 28 (జనం సాక్షి) :** అర్హులైన పేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం సదాశివపేట పట్టణంలోని 6,7,25 వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ల సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు గుండు రవి, లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్,నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,తుకారాం, షెజ్జీ,హౌసింగ్ ఏడి, మున్సిపల్ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# స్పందించిన అధికారులు.. మొదలైన రోడ్డు పనులు

**'జనం సాక్షి' కథనానికి స్పందన**

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 28( జనం సాక్షి) :** ఈనెల 28న 'జనం సాక్షి 'దినపత్రికలో ప్రచురించిన గజంకో గుంత.. అవస్థలే అంతా కథనానికి స్పందన లభించింది. సోమవారం మున్సిపల్ అధికారులు సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల ఆదర్శ్ నగర్ కాలనీలోకి జెసిబితో తమ సిబ్బందిని పంపించి రోడ్డుపై మట్టి పోయించారు. ఆదివారం ఆదర్శనగర్ కాలనీలోని సుమారు 60 మంది తమ కాలనీలో రోడ్డు వేయించాలని ఆందోళన చేపట్టారు. దీనికి సంబంధించిన వార్తా కథనాన్ని జనం సాక్షి దినపత్రికలో ప్రచురించడం జరిగింది. వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారులు సోమవారం రాత్రిలోగా మొరం వేయిస్తామని, అలాగే ఆగస్టులో సీసీ రోడ్లు వేయించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అలాగే కాలనీలోని డ్రైనేజీ వ్యవస్థను పరిష్కరిస్తున్నట్లు అధికారులు తెలియజేయడం జరిగిందని కాలనీ ప్రజలు తెలిపారు.

**ప్రజావాణిలో వినతి :** కాలనీలోని రోడ్డు, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరుతూ కాలనీ ప్రజలు రామ్ చందర్, శ్రీకాంత్, పెంటా రెడ్డి , మల్లికార్జున్, బలరాం శ్రీనివాస్, వెంకట్‌లు సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.



# ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న

**- పాఠశాలకు కంప్యూటర్ టేబుళ్లు అందించిన పూర్వ విద్యార్థులు**

**- విద్యార్థులకు గుర్తింపు కార్డు తయారు చేయించి ఇచ్చిన ఉపాధ్యాయుడు**

**నంగునూరు, జులై 28: (జనం సాక్షి)**
ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు ఎన్నో రెట్లు మిన్న అని మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్, మగ్దుంపూర్ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాదరెడ్డి అన్నారు. 2009-10 విద్యా సంవత్సరంలో మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీ చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం ఉన్నత పాఠశాల కంప్యూటర్ ల్యాబ్ నిర్వహణకు అవసరమైన నాలుగు కంప్యూటర్ టేబుళ్ళు, నాలుగు కుర్చీలను అందించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ మాట్లాడుతూ తమ గ్రామ విద్యార్థి చదువులో ముందు ఉండాలనే ఉద్దేశంతో పూర్వ విద్యార్థులు కంప్యూటర్ టేబుళ్ళను, కుర్చీలను అందించడం అభినందనీయమని అన్నారు. పాఠశాలలో నాలుగు కంప్యూటర్లు ఉన్నప్పటికీ టేబుళ్లు లేకపోవడం వల్ల కంప్యూటర్లు ఇన్నాళ్లు వినియోగాలోకి రాలేదన్నారు. పూర్వ విద్యార్థులు టేబుళ్లను అందివ్వడంతో కంప్యూటర్ వినియోగంలోకి తెస్తామన్నారు. ఉన్నత పాఠశాల హిందీ స్కూల్ అసిస్టెంట్ ఎం.రాజయ్య తన స్వంత ఖర్చులతో పాఠశాలలోని విద్యార్థులందరికీ గుర్తింపు కార్డులను తయారు చేయించి ఇచ్చారని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు బండారి ప్రసాద రెడ్డి



మాట్లాడుతూ మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో 2009-10 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి ఏటా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వివిధ సౌకర్యాలను కల్పిస్తూ విద్యాభివృద్ధికి దోహదం చేస్తున్నారని చెప్పారు. ఈ సంవత్సరం ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ టేబుళ్లు అందివ్వడం అభినందనీయమని అన్నారు. పూర్వ విద్యార్థుల ప్రతినిధి పాలెపు శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బాగా చదువుకోవాలని ఉద్దేశంతో ప్రతి ఏటా తమకు తోచిన రీతిలో పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దేంట్లో భాగంగానే ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ టేబుళ్లు అందించామని, ఆగస్టు 15వ తేదీ లోపు ప్రాథమిక పాఠశాలలో ఫ్యాన్లు అందిస్తామని చెప్పారు. గ్రామంలోని ప్రభుత్వ



పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. అనంతరం కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ టేబుళ్లను ప్రధానం చేసిన పూర్వ విద్యార్థులతో పాటు, విద్యార్థులకు గుర్తింపు కార్డులను తయారు చేయించి ఇచ్చిన హిందీ స్కూల్ అసిస్టెంట్ రాజయ్య ను సన్మానించారు. ఈ సందర్భంగా నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ సృజనాత్మక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, భైరు సత్తయ్య, దుద్దెడ పరశురాములు, ధీకొండ గోవర్ధన్, ఆదిరాల సాయినాథ శర్మ, పూర్వ విద్యార్థులు పాలెపు శ్రీకాంత్, బట్ట ప్రశాంత్, కొలుపుల రమేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సంజీవిని హనుమాన్‌కు శ్రావణ మాస పూజలు

**సంగారెడ్డి, జూలై 28 (జనం సాక్షి) :**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల శిల్పా వెంచర్ సంజీవిని హనుమాన్ మందిరంలో శ్రావణమాసం సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరంలోని శివ లింగానికి ఉదయం భక్తులు అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం పురస్కరించుకొని ఆలయంలో ప్రతి సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రతి శనివారం సంజీవిని హనుమాన్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు శ్రీనివాస్ పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేస్తున్నారు.



# జిల్లా కోర్టు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా న్యాయవాది నల్లోల దత్తాత్రి

**రాయికోడు,జులై 28 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా కోర్టు డిఫెన్స్ కౌన్సిల్‌గా రాయికోడ్ మండలం ఇటికేపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది నల్లోల దత్తాత్రి నియమి తులయ్యారు. ఈ మేరకు జిల్లా న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి భవాని చంద్ర సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రైవేట్ న్యాయవాదులను నియమించుకునే స్తోమత లేని ముద్దాయిల తరపున న్యాయవాది దత్తాత్రేయ వాదించాల్సి ఉంటుంది. ఈ పదవిని రాత పరీక్ష ఇంటర్వ్యూ ఆధారంగా పలువురు న్యాయ మూర్తుల ఆధ్వర్యంలో ఎన్నిక చేస్తారు ఈ సంద ర్భంగా న్యాయవాది దత్తాత్రేయ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర, జిల్లా లీగల్ ఎయిడ్ సెక్రటరీ సౌజన్యలకు



ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను వృత్తిలో ఉన్నంత కాలం పేద వాళ్లకు న్యాయం కల్పించడం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. దత్తాత్రేయకు ఈ పదవి రావడం పట్ల ఇట్లేపల్లి గ్రామంతో పాటు రాయికోడ్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

**- ఎస్సై మధుసూదన్ రెడ్డి**

**నిజాంపేట్ జులై 28 (జనం సాక్షి)**
నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నేషనల్ హైవే అథారిటీ మేనేజర్ మొయినుద్దీన్ స్టాఫ్‌తో కలసి రోడ్ భద్రత గురి ంచి అవగాహన కార్యక్రమం చేశారు. ఎస్సై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాంగ్ రూట్‌లో రావడం గానీ, మైనర్ డ్రైవింగ్ చేయడం గానీ, డ్రంకన్ డ్రైవ్ చేస్తే వాహనాలను సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరుగుతుంది అని, ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి అని, ప్రతి ఒక్క రు హెల్మెట్ ధరించాలి అని,ప్రతి వాహనంకి ఇన్సూరెన్స్ తప్ప కుండా ఉండాలని అలా లేని యెడల చాలనాలు విధించడం జరుతుందని ఆయన అన్నారు.



# భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిక



**కొమురవెల్లి, (చేర్యాల) జులై 28 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల బాగుకోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తీసుకుంటున్న చర్యలు అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామం నుండి పలు పార్టీల వాళ్లు ఈరోజు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవనీయులు శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ప్రభుత్వం చెప్పిన మేరకు ఇప్పటికే 6 గ్యారెంటీలలో చాలావరకు అమలు చేయడం జరిగిందని ఇంకా మిగతావి కూడా తప్పకుండా అమలు చేస్తామని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలోకి తీసుకెళ్లడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అదే సమయంలో సామాజిక న్యాయం కల్పించేలా

## కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కృషికి ఆకర్షితులై చాలామంది వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరడానికి సిద్ధంగా ఉన్నారని దీంట్లో భాగంగా ఈరోజు కొమరవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన మొగుళ్ళ అంజయ్య అల్లె స్వామి దండు రవి కర్రోల్ల కిషన్ ఏర్పుల బాబు కర్రోల్ల అజయ్ కర్రోల్ల అశోక్ కర్రోల్ల రవి కర్రోల్ల సిద్దు కర్రోల్ల బాబు బోయిన బాబు కర్రోల్ల స్వామి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ చేర్యాల ప్యాక్స్ చైర్మన్ మెరుగు కృష్ణ రాష్ట్ర మహిళ కార్యదర్శి చెరుకు సుమలత ఐనాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం బాలయ్య ఐనాపూర్ తాజా మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి నాయకులు దండు నరసింహులు కొమురవెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు మండల సోషల్ మీడియా కన్వీనర్ చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాడైన పత్తి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**న్యాల్ కల్, జులై 28, (జనం సాక్షి):** "అధిక వర్షాలతో పాడైన పత్తి పంట".."తీవ్ర ఆందోళనకు గురైన అన్నదాత" శీర్షికన సోమవారం ప్రచురించిన "జనం సాక్షి" కథనానికి మండల వ్యవసాయ అధికారులు స్పందించారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ, ఏఈఓ సాయి కిరణ్ రెడ్డిలు నేరుగా మండలంలోని కాకిజనవాడ గ్రామానికి చెందిన బాధిత రైతు బేగరి నాగప్ప పంట పొలానికి వెళ్లి రెండు ఎకరాల పత్తి పంటను పరిశీలించారు. సాగు చేసిన భూమి కొంతమేరకు లోతట్టు నేల కావడం, అధిక వర్షం, పంటకు తగినంత ఆక్సిజన్, సూర్యరశ్మి అందుకు పోవడంతో పాటు ప్రతి ఏటా పత్తి పంటను సాగు చేయడం, పంట మార్పిడి చేపట్ట లేకపోవడం కారణంగానే సాగుచేసిన పత్తి పంటకు నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారులు బాధ్యత రైతులకు వివరించారు. ఈ మేరకు దెబ్బతిన్న పంటను కాపాడుకోవడానికి ఎకరానికి 800 గ్రాముల నుండి ఒక కేజీ వరకు కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును వేర్లకు చేరేలా పిచికారి చేయాలని సూచించారు. అలాగే ట్రిపుల్ 19 మందును ఎకరానికి కేజీ చొప్పున వారానికి రెండు మార్లు పిచికారి చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో అధిక వర్షంతో దెబ్బతిన్న పత్తి, కంది, టమాట, తదితర పంటలను పరిశీలించారు. బాధిత రైతుల పంట పొలాలకు వెళ్లి పంటలను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ప్రతి ఏటా ఒకే రకమైన పంటను సాగు



చేయడం సరైనది కాదని, తప్పనిసరిగా పంట మార్పిడి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని బాధ్యత రైతులకు సూచించారు.

# క్షతగాత్రునికి హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్థికసాయం

**చేర్యాల జులై 28 (జనంసాక్షి) :** కొద్ది రోజుల క్రితం తాటిచెట్టు పైనుండి పడి తీవ్రగాయాలపాలైన చేర్యాల నిరుపేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడు భూరగోని శ్రీనివాస్‌కి చికిత్స చేయించడానికి ఆ కుటుంబం దగ్గర డబ్బులేకపోవడంతో విషయం తెలుసుకున్న అయిత





రాము,హెల్పింగ్ హాండ్స్‌ను సహాయం చేయమని కోరగా దాతల ద్వారా సమకూరిన రూ.12000, దాతల ద్వారా సేకరించిన రూ.29500, హెల్పింగ్ హాండ్స్ తరపున రూ.8500, మొత్తంగా 50.000, తీవ్రగాయాలపాలైన భూరగోని శ్రీనివాస్ కుటుంబానికి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీల శివకుమార్,అయిత సంపత్ కుమార్,అయిత శంకర్,అయిత రాము, అంబటి శ్రీధర్,పచ్చిమడ్ల మహేందర్,మహమ్మద్ తాహిర్,గుడాల రాము,గుడాల శ్రావణ్,మహమ్మద్ తన్వీర్,గణేష్ పాల్గొన్నారు.

# రూట్ మ్యాప్‌ను పరిశీలించిన ఆర్టీసీ ఖేడ్ డీఎం

**న్యాల్ కల్, జులై 28, (జనం సాక్షి) :** మండలంలోని వడ్డీ గ్రామానికి చెందిన యువకులు, విద్యార్థినులు, కార్మికులు, రైతుల విన్నపం, జిల్లా ఆర్టీసీ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశం రూట్ మ్యాప్ ను పరిశీలించారు. సోమవారం న్యాల్ కల్, డప్పూర్, వడ్డీ, శంషాల్లా పూర్ గ్రామాల మీదుగా బీదర్ పట్టణానికి ఆర్టీసీ సేవలను కొనసాగించేందుకు అవసరమైన రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. డప్పూర్, వడ్డీ - శంషాల్లాపూర్ రోడ్డును పరిశీలించారు. వడ్డీ గ్రామానికి వచ్చిన ఆర్టీసీ డీఎం, సిబ్బందికి స్థానికులు సత్కరించారు. జిల్లా ఆర్టీసీ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు బస్సు సౌకర్యాన్ని కొనసాగించేందుకు అవసరమైన ఏర్పాట్లను చేయనున్నట్లు మేనేజర్ మల్లేశం తెలిపారు. సిబ్బంది పాండు, గ్రామస్తులు ఆనందీశ్వర్, నాగుల్ గౌడ్, గుండయ్య స్వామి, నందీశ్వర్, మహానంద్, కిష్టయ్య గౌడ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## గో రక్షక్ ప్రముఖ్ సందీప్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట గోరక్షక్ ప్రముఖ్‌గా పట్టణానికి చెందిన మిష్కిన్ సందీప్‌ను ఎన్నుకున్నారు.విస్కిన్ సందీప్ నారాయణపేట జిల్లా గో రక్షక్ ప్రముఖ ఎన్నుకున్న సందర్భంగా ప్రత్యేకంగా భారతీయ కిసాన్ సంఘ నాయకులు వెంకోబా,పి.అనంత రెడ్డి, రంగారెడ్డి తదితరులు నారాయణపేట శు భాకాంక్షలు తెలిపారు.



## ప్రజావాణిలో 14 ఫిర్యాదులు



**నాగర్ కర్నూల్ ఆర్సీ, జులై 28(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 14 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశించారు.

## నేడు పేటలో మంత్రి,ఎమ్మెల్యే చే రేషన్ కార్డుల పంపిణీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట మండల,పట్టణ లబ్ధిదారులకు ఈ నెల 29న కొత్త రేషన్ కార్డులు పశుసంవర్ధక మత్స్య శాఖమంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ అమరేంద్ర కృష్ణ తెలిపారు. ఉదయం 10.00 గంటలకు పట్టణంలోని ఎస్ ఆర్ గార్డెన్‌లో లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

### యోగాసన అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగాసన పోటీలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 2న ఆదివారం ఉదయం 9 .00 గంటలకు నారాయణపేట సిటిజన్స్ క్లబ్ యోగా సెంటర్‌లో యోగాసన పోటీలు నిర్వహించబడునని పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షులు కే.సురేష్, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.ఈ యోగా పోటీలు సబ్ జూనియర్ పది నుంచి 14 ఏళ్ల వయస్సు, జూనియర్14 నుంచి 17 ఏళ్ళ,సీనియర్ 18 నుంచి 28 ఏళు ,సీనియర్ ఏ 28 నుంచి34 ఏళ్ళ, సీనియర్ బి 35 నుంచి 45 ఏళ్ళ,సీనియర్ సి 45 నుంచి 55 ఏళ్ల గ్రూపులలో బాల బాలికలకు వేరువేరుగా నిర్వహించబడునని తెలిపారు. ట్రెడిషనల్,ఆర్టిస్టిక్,సింగల్ ప్రేయర్,రిథమిక్ యోగా ప్రేయర్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల యోగా క్రీడాకారులు ఆధార్ కార్డు బోనఫైడ్‌లతో హాజరు కాగలరని వయసు ఆధారంగా పోటీలు నిర్వయించబడుననీ తెలిపారు.

## విహెచ్‌పి జిల్లా అధ్యక్షులుగా బందిగి సురేఖ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులుగా, సురేఖ, రాంబాబు నియమితులయ్యారు. ఈ మధ్యనే విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాంబాబు ఆకస్మిక మరణం చెందిన విషయం తెలిసినదే. ఈయన మరణం తర్వాత కూడా డాక్టర్ రాంబాబు సతీమణి సురేఖ విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తున్నారు. డాక్టర్ రాంబాబు సైతం సుమారు నాలుగు నెలల పాటు చురుకుగా విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాలను నిర్వహించి జిల్లాలో మంచి పేరును తెచ్చుకున్నారు. ఈ మేరకు ఆయన స్థానంలో డాక్టర్ రాంబాబు సతీమణి సురేఖ రాంబాబును జిల్లా అధ్యక్షురాలిగా ప్రకటిస్తూ యాదగిరి గుట్టలో జరిగిన రాష్ట్ర ప్రాంత విశ్వహిందూ పరిషత్ సమావే శంలో పెద్దలు నిర్ణయం తీసు కున్నారు. తన భర్త ఆశయ సాధన కోసం కృషి చేస్తానని నారాయణపేట జిల్లాలో విశ్వహిందూ పరిషత్ ఉన్నతికి హిందూ ధర్మరక్షణ కోసం పాటుపడతానని ఈ సందర్భంగా సురేఖతెలిపారు.



## సబ్ కలెక్టర్ ఉమా హారతి కలిసిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్: జులై 28 (జనం సాక్షి)**
నారాయణఖేడ్ నియోజకవర్గనికి నూతన సబ్ కలెక్టర్‌గా నియమితులైన ఎన్.ఉమాహారతిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా స్వాగతం పలికిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కలిశారు. కొద్దిసేపు నారాయణఖేడ్ పరిస్థితి గురించి చర్చించుకున్నారు. వారితో పాటు దారం శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్,తహెర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,రమేష్ చౌహన్ తదితరులు ఉన్నారు.

## ఏపీ చిత్తూరు జిల్లాలో రోడ్డు ప్రమాదంలో చేర్యాల యువకుడు మృతి



**చేర్యాల జులై 28 (జనంసాక్షి):**
ఆంధ్రపదేశ్ చిత్తూరు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన యువకుడు మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన బొడ్డు భరత్ (19) తోటి స్నేహితులతో కలిసి కారులో ఆంధ్రపదేశ్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతికి వెళ్తున్న క్రమంలో చిత్తూరు పట్టణానికి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భరత్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న మిగతా నలుగురు స్నేహితులకు తీవ్ర గాయాలు కావడంతో చిత్తూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. సమాచారం తెలిసిన వెంటనే ప్రమాదానికి గురైన వారి కుటుంబ సభ్యులు చిత్తూరుకి బయలుదేరి వెళ్లినట్టు సమాచారం. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నదిలో గాలింపు .. మృతదేహం లభ్యం



**పాపన్నపేట, జులై 28 (జనంసాక్షి) :**
ప్రమాదవశత్తూ ఓ యువకుడు నీటిలో గల్లంతైన సంఘటన పాపన్నపేట మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బాచారం గ్రామానికి చెందిన షాబాజ్ (25) ఆదివారం స్నేహితులతో కలిసి ముద్దాపూర్ శివారు లోని మంజీరా నది వంతెన వద్దకు వెళ్లాడు. సరదాగా నదిలోకి దిగాడు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో గల్లంతయ్యాడు. స్నేహితులు కుటుంబీకులకు, పోలీసులకు సమాచారం అందించారు. గజ ఈతగాళ్ళ సహాయంతో ఆదివారం,సోమవారం నదిలో గాలింపు చేపట్టగా అతడి మృతదేహం లభ్యమైంది. మృతుడి తండ్రి గౌస్ పాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి.. ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

**చారకొండ, జులై 28(జనంసాక్షి)**
చారకొండ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలోనూ పిఆర్‌టియు టీఎస్ జిల్లా అధ్యక్షుడు దొడ్ల సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన సభ్యత నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దొడ్ల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే సిపిఎస్‌ను రద్దుచేసి, ఓపిఎస్‌ను అమలు చేయాలని ఆయన అన్నారు. పిఆర్‌సి లను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో 317 ద్వారా నష్టపోయిన వారికి న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే కమలాకర్ రావు, జిల్లా సెక్రెటరీ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు ఎన్ జంగు నాయక్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, మండల కార్యవర్గ సభ్యులు ప్రశాంత్, గీత నిర్మల ఉమాదేవి మహేష్ తదితరులు ఉన్నారు.



# జనంలోకి కాంగ్రెస్ యువనేత

**సామాజిక సేవలో తనదైన ముద్ర**



**భూత్పూర్ జూలై 24(జనంసాక్షి):**
దేవరకద్ర నియోజకవర్గంలోని భూత్పూర్ పట్టణంలో ఇప్పుడీపేరే ట్రెండింగ్. మండలంలో ఏ గ్రామానికి వెళ్లినా లిక్కి నవీన్ గురించే చర్చ.గ్రేట్ నవీన్ అని కొందరంటే.. మంచోడు నవీన్ బాయ్ అని మరికొందరు. ఆయన నుంచి సాయం పొందిన వారు చేతులు జోడించి దండం పెడుతున్నారు. ఇంటివద్ద ఎప్పుడు చూసినా సన్నిహితులు, యువకులు, పట్టణంలోని ప్రజలతో సందడి వాతావరణం. సన్మానాలు, అభినందనలు, నవీన్‌కు జై అంటూ నినాదాలు. ఉదయం లేచింది మొదలు అర్ధరాత్రి వరకు జనంతోనే మమేకం. అధికార కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్ రాజకీయ నాయకుడిగా, సామాజిక సేవకుడిగా అందరి మన్ననలు పొందుతున్నారు. మరో వైపు పార్టీ అధిష్టాన పెద్దలు,ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నుంచి ప్రశ్నంసలు అందుకుంటున్నారు. పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే ఇలాంటి నాయకుడు అవసరమని పార్టీ నాయకులు మెచ్చుకుంటున్నారు. పార్టీ అధిష్టానం నుంచి ప్రశంసలు ఓ వైపు సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా పేరు ప్రఖ్యాతలు పొందుతున్న లిక్కి నవీన్ మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ పెద్దల ప్రశంసలు అందుకుంటున్నారు. పార్టీ పరంగా జరిగే కార్యక్రమాలను అద్భుతంగా నిర్వహిస్తుంటారు. పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలోనే అధిష్టానం దృష్టిని నవీన్ ఆకట్టుకున్నారు. పార్టీ కోసం పనిచేసే నవీన్ లాంటివారు ఎంతో అవసరమని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రత్యేకంగా ప్రశంసిస్తుంటారు. యువతకు మీ లాంటి వారు ఆదర్శమని ఆశీస్సులు అందించారు. అందరి మన్ననలు అందుకుంటూ రాజకీయంగా, సామాజికంగా ముందుకు సాగుతున్న లిక్కి నవీన్ మరింత గొప్పగా ఎదగాలని మండలం తో పాటు నియోజకవర్గ ప్రజలు మనసారా కోరుకుంటున్నారు.

## చేర్యాలలో వైభవంగా గోదాదేవి తిరునక్షత్రోత్సవం



**చేర్యాల జులై 28 (జనంసాక్షి) :**
భక్తి ప్రేమలతో భగవంతుడిని అనుగ్రహం నేరుగా పొందవచ్చు అని ఆచరించి చూపి, నెలరోజుల పాటు కొనసాగే ధనుర్మాస వ్రతంకు ముఖ్య కారణం అయిన ఆండాళ్ గోదా తల్లి పుట్టినరోజు చేర్యాల పట్టణం లోనీ శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఉదయం 5 గంటల నుండి పంచ సూక్త సహిత పంచామృత అభిషేకం తిరువారధన మంగళా శాసనము దివ్య ప్రబంధ సేవాకాలం తనియ విన్నపం గోదా అష్టోత్తరం తదితర వైదిక వైష్ణవ సాంప్రదాయంలో అమ్మవారికి పూజాదికాలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు శేషా చార్యులు రాజు స్వామీ కార్యక్రమ నిర్వహణలో మహిళలు అమ్మవారికి శ్రావణ మాస వాయినం ఒడిబియ్యం, వస్త్రాలు, పసుపు,కుంకుమ, గాజులు సమర్పించి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో అల్లాడి ఆండాళ్ జగదీశ్వర్ అచ్యుత్ దంపతులు, సరోజని, పద్మ, అనూరాధ, అన్నపూర్ణ, సరిత, కళావతి, సరస్వతి, గాయత్రి, లలిత, రామలక్ష్మి, రాంప్రకష్, ధనలక్ష్మి,వనిత భక్తులు పాల్గొన్నారు.

## పాత బస్టాండ్ ఆవరణలోని ఆర్టీసీ బస్సులు ఆపాలి

**- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్**

**- గ్రామస్తులతో కలిసి ధర్నా చేస్తాం**



**వీపనగండ్ల, జులై 29(జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ బస్సులు ఆపాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ వనపర్తి డిపో మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి పాత బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీలు బస్సులు నిలుపుతున్నారని గుర్తు చేశారు. కానీ ఇటీవల కాలంలో రోడ్డు విస్తరణలో భాగంగా వాటర్ ట్యాంక్ ను తొలగించి కొంత భాగంలో కొత్తగా బస్టాండ్ ప్రాంగణాన్ని నిర్మించి బస్సులు ఆపడం సబబు కాదని అన్నారు. రైతు కమిటీ సంఘం,గ్రామస్తులు బస్టాండ్ నిర్మించడానికి తీర్మానం చేయలేదని అన్నారు. ప్రయాణికులు పాత బస్టాండ్ ఆవరణకు కొత్త బస్టాండ్ ఆవరణకు మధ్య దూరం పెరగడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఆర్టీసీ డిపో మేనేజర్ చొరవ తీసుకొని పాత బస్టాండ్ ఆవరణలో బస్సులు ఆపాలని లేకపోతే ప్రజలతో కలిసి ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందు, ఎత్తం విష్ణు, పల్లవి, రాజేష్, అశోక్ తదితరులు డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు.

## మహిళా చట్టాలపై అవగాహన



**మల్దకల్ జులై 28 (జనంసాక్షి)** మండల పరిధిలోని పాల్వాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం హెచ్ఎం నరసింహ శెట్టి ఆధ్వర్యంలో పోలీస్ శాఖ మహిళల భద్రత తొలి ప్రాధాన్యత ఇస్తూ వారికి వ్యతిరేకంగా జరిగే నేరాల తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు మహిళలకు వారి హక్కులు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఈయుటీజింగ్ అడ్డుకట్ట వేసేందుకు షీ టీం బృందాలు నిఘా వేసి నిందితులను పట్టుకొని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో మహిళలకు ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే నిర్భయంగా పోలీస్ షీ టీంను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుతుందని, మహిళల సామాజిక మధ్యమాలైన ఫేస్బుక్ ఇన్స్టా గ్రామ్ వాట్సాప్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని ఫోటోలు వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రత సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని షి టీం ఎస్పై తేజస్విని వారి సిబ్బంది అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన ఐజేయు నాయకులు



**వనపర్తి బ్యూరో జులై 28 జనంసాక్షి**
వనపర్తి జిల్లా కొత్తకోట మండల రిపోర్టర్‌గా ప్రజపక్షం పత్రికలో పని చేస్తున్న తిరుపతి రెడ్డి ఇటీవల అనారోగ్యం కు గురి అయ్యి మహబూబ్ నగర్‌లో వైద్యం పొందారు. విషయం తెలుసుకున్న టియు డబ్ల్యూజె (ఐజెయు) నాయకులు సోమవారం సాయంత్రం తిరుపతి రెడ్డి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకన్నారు. ఆరోగ్యపరంగా గాని ఇతర ఏదేని సమస్యల పరంగా గాని ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తెస్తే వాట పరిష్కరం విషయంలో యూనియన్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో టి యు డబ్ల్యూ జే (ఐ జె యు) రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్, ఐ జె యు జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి వనపర్తి జిల్లా అధ్యక్షులు డి మాధవరావు,జిల్లా కార్యదర్శి, బి రాజు, ఉపాధ్యక్షులు నాకొండ యాదవ్, కోశాధికారి డి మన్యం, వనపర్తి నియోజకవర్గం అధ్యక్షులు బేక్కరీ విజయ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి అరుణ్, జర్నలిస్ట్ ఈశ్వర్ ఉన్నారు.

ప్రైవేటు స్కూళ్ల యజమాన్యంకు కొమ్ము కాస్తున్న

# జిల్లా డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ అధికారిని సస్పెండ్ చేయండి

## -విద్యార్థి సంఘాల నాయకుల నాయకుల డిమాండ్

**గద్వాల నడిగడ్డ,జూలై 28 (జనం సాక్షి)** స్కూల్ బస్ లకు ఇన్సూరెన్స్ లేకున్నా, పర్మిట్ పర్మిషన్ లేకున్నా, రోడ్ టాక్స్ కట్టకున్న రోడ్లపై ఇష్టరాజ్యాంగ తిరుగుతున్న బస్సులను చూసి చూడకుండా వదిలేస్తున్న డిటిఓను తక్షణమే సస్పెండ్ చేయాలని టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువపల్లయ్య, పిడిఎస్యు అధ్యక్షుడు హలీం బాషా, యుఎస్ ఎఫ్ఐ రంగస్వామి సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం ఐజ మండల కేంద్రంలోని ప్రైవేటు లయోలా హైస్కూల్ బస్సు బలిగేర గ్రామంలో ముక్కురయ్య అనే వ్యక్తిపై ఎక్కించడం వల్ల ఆ వ్యక్తి అక్కడికక్కడే చనిపోవడం జరిగిందనీ, ఇదంతా జిల్లాలోని ప్రైవేట్ స్కూల్ యజమా న్యము నిర్లక్ష్యం వలననేఅని, మమ్మల్ని ఏ అధికారి



ఏం చేయలేరని ఇష్టానుసారంగా బస్సులను రోడ్లపై తిప్పుతూ విద్యార్థుల ప్రాణాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కూడా జిల్లా డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం అనేది చాలా దుర్మార్గం అని, యాక్సిడెంట్ చేసినటువంటి బస్సుకు ఇన్సూరెన్స్, పర్మిట్, ఫిట్నెస్ లేకున్న ఇవేవీ లేకుండా జిల్లాలో చాలా బస్సులు ఇలానే తిరుగుతున్నాయని, ఇలా రోడ్లమీదకి తిరుగుతున్నద అంటే దానికి కారణం డిటిఓ వసత్వమే కారణమని, అతని అండ దండ లతో ప్రైవేటు స్కూల్ ల యజమాన్యం బస్సులను యాతేచ్చగా నడుపుతున్నారని, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారనీ వారన్నారు.

**ప్రాణం ఖరీదు రూ.9 లక్షల 50 వేలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రైవేటు స్కూల్ బస్సుకు ఇన్సూరెన్స్ ఫిట్నెస్, పర్మిషన్ లేకుండా యాక్సిడెంట్ చేయడంతో మరణించిన బలిగిరి గ్రామానికి చెందిన ముక్కురయ్య అనే వ్యక్తి ప్రాణం విలువ 9 లక్షల 50 వేల రూపాయలు ఖరీదు కట్టారని అందులో లక్ష రూపాయలు ఇచ్చి 15 రోజుల తర్వాత 6 లక్షల 50 వేల రూపాయలు ఇవ్వాలని, పోలీస్ కేసు తెగేముందు కోర్టుల కేసు మొత్తం అయిపోయిన తర్వాత రెండు లక్షలు ఇవ్వాలని ఖరారు చేసుకున్నట్లు బిఆర్ఎస్వి నాయకులు పల్లయ్య, పిడిఎస్‌యు హలీం బాషా, యుఎస్ఎఫ్ఐ రంగస్వామి తెలిపారు.

# శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి గుడి నిర్మాణానికి విరాళం

**మల్దకల్ జూలై 28 (జనంసాక్షి)** మండలంలోని తాటికుంట గ్రామంలో వెలసిన శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి గుడి నిర్మాణానికి సోమవారం గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన కంసలి గౌరమ్మ,కంసలి శ్రీనివాస్ ఆచారి కుటుంబ సభ్యులు కంసలి హరికృష్ణ, ఆలయ



నిర్మాణానికై 51 వేల 116 రూపా యలను మాజీ ఎంపిటిసి అంబస్వామి కిఅందజేశారు.శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి పట్ల ఉన్న దైవాన్ని,భక్తిని చాటుకున్నారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూమా ఇంటి దైవమైన శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి గుడి నిర్మాణానికి ఎంత ఇచ్చిన తక్కువే అని, స్వామివారి మహిమలు, ఆశీస్సులు మా కుటుంబం పై అనునిత్యం ఉంటాయని అన్నారు.

# పేదోళ్ల కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



**బెజ్జంకి,జూలై 28,(జనంసాక్షి):** మండల కేంద్రంలో సోమవారం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ పాల్గొని నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందించారు. అనంతరం కవ్వంపల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. మొదటి విడతగా 230 కార్డ్స్ రెండో విడుతగా 671 కార్డ్స్ మొత్తం కలిపి 901 కార్డులు పంపిణీ చేస్తున్నట్లు కవ్వంపల్లి తెలిపారు. అనంతరం 41 మందికి కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. బెజ్జంకి బాలుర పాఠశాలలో నూతన భవిత సెంటర్ సర్వ శిక్ష అభియాన్ రూ.7లక్షల 15 వేలతో నిధులతో, రాంసాగర్‌లో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. దాచారం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ, అంగన్వాడీ, రూ.67 లక్షలతో సిసి రోడ్, ప్రభుత్వ పాఠశాలలో వంటశాల ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య,టెంపుల్ చైర్మన్ జెల్ల ప్రభాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంతోష్, కుమార్,రాజు,గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే లయన్స్ క్లబ్ ధ్యేయం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట పట్టణ శాఖ లయన్ కృపాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పేట బస్ డిపోలోని పనిచేస్తున్న కండక్టర్లు డ్రైవర్లకు ఉచిత మధుమేహ నిర్ధారణ క్యాంపును స్థానిక నిర్మల్ డయాగ్నస్టిక్స్ సెంటర్ సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో దాదాపు 125 మంది సిబ్బందికి ఉచితంగా మధు మేహ నిర్ధారణ క్యాంపును నిర్వహించారు. క్యాంపులో లయన్ కృపాకర్ రెడ్డి మాట్లాడు తూ ప్రతిరోజు నిత్యజీవితంలో ఎన్నో ఒడిదు దుకులను ఎదుర్కొంటూ ఉన్న టువంటి వారికి సేవ చేసే భాగ్యం కల్పించి నందుకు స్థానిక డిపో సిబ్బందికి ధన్య వాదాలు తెలియజేశారు. క్లబ్ అధ్యక్షుడు కోన వెంకటేష్, సెక్రటరీ మహేష్ గౌడ్, సీనియర్ లైన్ మెంబర్లు గందె రవికాంత్ మధుసూదన్ రెడ్డి రామాంజనేయులు అరకంచి రవికుమార్ పాల్గొన్నారు.

# ఏసీరెడ్డి నర్సింహారెడ్డి స్ఫూర్తితో యువత పోరాడాలి



**- ఘనంగా ఏసీ రెడ్డి నర్సింహారెడ్డి 34వ వర్ధంతి**

**చేర్యాల జూలై 28 (జనంసాక్షి) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు,జనగామ మాజీ ఎమ్మెల్యే,సిపిఎం నేత కామ్రేడ్ ఏసీ రెడ్డి నర్సింహారెడ్డి స్ఫూర్తితో సమస్యలపై పోరాడాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి యువతకు పిలుపునిచ్చారు. ఏసీ రెడ్డి నర్సింహారెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా సోమవారం సిపిఎం ఆధ్వర్యం లో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తుది శ్వాస విడిచే వరకు ఎత్తిన ఎర్రజెండా విడవకుండా జీవితమంతా నిరాడంబరంగా ప్రజా సేవకు అంకితమైన కమ్యూనిస్టు యోధులు అమరజీవి ఏసి రెడ్డి నరసింహారెడ్డి జీవితం స్ఫూర్తిదాయకమని, ఆదర్శానికి మారుపేరని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, ఆలేరు యాదగిరి, బండకింద అరుణ్ కుమార్, పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, ఇప్పకాయల శోభ, పోలోజు శ్రీహరి, బండ కింది బాల నారాయణ, రాళ్ల బండి భాస్కర్, గొర్రె శ్రీనివాస్, గాంధ్ల రవీందర్, బొంగోని భాస్కర్, మీరుగోజు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# చారకొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి



**చారకొండ, జూలై 28 (జనంసాక్షి)** మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌ను సోమవారం కల్వకుర్తి డిఎస్పి ఎస్ వెంకట్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, గ్రామాల్లో శాంతి భద్రత తదితర అంశాలపై ఎస్సై శంషుద్దీన్ ని అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు,స్టేషన్ రికార్డులు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100, సైబర్ నేరాలు,తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరు కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరు విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.

# సంగమేశ్వర స్వామి ఆలయంలో జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు


**సంగారెడ్డి, జూలై 28( జనం సాక్షి)** సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర



సోమ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివలింగానికి అభిషేక కార్యక్ర మాలను చేశారు. ఆలయ కమిటీ సభ్యులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్రను ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు నాగరాజు స్వామి, శివ స్వాములు జిల్లా ప్రధాన న్యాయమూర్తికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తాడూరులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం

**చేర్యాల జూలై 28 (జనంసాక్షి) :** జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు చేర్యాల మండలం తాడూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు అందరూ సమిష్టిగా కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందీగా రాకేష్ కృష్ణన్, జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, రంగు శంకర్, కొలుపుల యాదగిరి, నీలం సన్నీ, ఆరుట్ల వినీత్,రాజలింగం, బోడిగే నర్సింలు,తాటికొండ సదానందం, ఖలీమ్ పాష, నర్రా అంజిరెడ్డి, విరెందేర్, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.





## నీళ్ల ట్యాంక్ నిర్మాణం చేయాలని గ్రామస్తులు వినతి

**వీపనగండ్ల, జులై 29 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలోని కచేరి దగ్గర ఉన్న పురాతన నీళ్ల ట్యాంకు ఇటీవల రోడ్డు విస్తరణలో భాగంగా కొంత భాగం కూల్చి వేయడం జరిగింది. కూల్చివేసిన నీళ్ల ట్యాంకును వెంటనే పునర్నిర్మించాలని గ్రామస్తులు గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 40 సంవత్సరాల కిందట నిర్మించిన నీళ్ల ట్యాంకును కూల్చివేయడంతో గ్రామస్తులు నీళ్లకు ఇబ్బంది పడుతున్నామని వెంటనే నీళ్ల ట్యాంకును నిర్మించి గ్రామస్తులకు నీళ్ల సమస్యలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు, ఆంజనేయులు, గడ్డమీద ఆంజనేయులు తదితర గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.

## జిల్లాస్థాయిలో 16 మెడల్స్‌తో మెరిసిన ఎంజెపి గర్ల్స్ విద్యార్థులు



**మక్తల్, జూలై 28 (జనంసాక్షి)**

గత వారం రోజులలో ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగినటువంటి అథ్లెటిక్స్ సెలెక్షన్స్‌లో మక్తల్ ఎంజెపి బాలికల ఉన్నంత పాఠశాల విద్యార్థులు 10 గోల్డ్ మెడల్స్, 6 సిల్వర్ మెడల్స్ ,మూడు బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించి వారికి ఉత్తమ శిక్షణను ఇప్పించి రాష్ట్రస్థాయిలో కూడా పథకాలు సాధించే విధంగా ప్రోత్సహిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు అవంతిక, ఏటిపి అపరంజి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంపత్ కుమార్ ఆదేశంతో ఇల్లు మంజూరు

**- పత్రాలు అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శి శివశంకర్**

**మానవపాడు, జులై 28 (జనం సాక్షి)**

మానవపాడు మండల కేంద్రంలోని ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు నూతనంగా నిర్మించడం జరుగుతుందని మానవపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి శివశంకర్ సోమవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని బీద ప్రజలకు ఇల్లు గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వర్తిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జగన్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ ఆదేశానుసారం గ్రామంలోని ఇల్లు లేని వరకు ఇల్లును గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉల్చాల శేఖర్, ఉల్చాల వెంకటన్న, జగ్గుల పుండు కూర శీను, ఉల్చాల మల్లేష్, వీరపోగు రామకృష్ణ. మండల యువజన నాయకుడు పరమేష్ నాయుడు పాల్గొన్నారు.



# ఆధార్ సెంటర్ ప్రారంభించిన ఎంఈఓ

**మానవపాడు, జులై 28 (జనం సాక్షి)**



ఎర్రవల్లి మండలం నందు ప్రభుత్వ పాఠశాలలకు, ప్రైవేట్ పాఠశాలల నందు చదివే, 5 ల 14 సంవత్సరాల, ఆధార్ నంబర్ లేని విద్యార్థులకు, బయోమెట్రిక్ అప్డేట్ కాని విద్యార్థులకు, ఎస్ఎన్ఆర్ ఏజెన్సీ ద్వారా సోమవారం మండల విద్యాశాఖ అధికారి జే అమీర్ పాషా, కొండేరు పాఠశాలలో ఆధార్ సెంటర్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఎర్రవల్లి మండలంలోని ప్రధానోపాధ్యాయులందరికీ సమాచారం అందజేయడం జరిగినది ఎస్ఎన్ఆర్ ఆధార్ ఏజెన్సీ వారు షెడ్యూల్ ప్రకారం ఆధార్ నమోదు చేయడానికి మీ పాఠశాలకు వస్తారు. విద్యార్థులకు సమాచారం అందజేసి వారి సేవలను ఉపయోగించుకో వాలని తెలియజేస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా సరైన డాక్యుమెంట్ల సిద్ధం చేసుకోవాల్సిందిగా తెలియజేస్తున్నాం అన్నారు.కొత్త ఆధార్ కోసం బర్త్ సర్టిఫికెట్ తప్పనిసరి.. పేరు కరెక్షన్స్ కోసం ఫోటో ఉన్నటువంటి రెసిడెన్షియల్ సర్టిఫికెట్..డేట్ అఫ్ బర్త్ కోసం బర్త్ సర్టిఫికెట్.పేరు మార్పు కోసం గెజిట్ తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాల, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొనడం జరిగినదని ఎంఇఒ అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక... గ్రీవెన్స్

**120 దరఖాస్తులు స్వీకరణ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, జులై 28 (జనం సాక్షి):**



కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హల్‌లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యల పైన జిల్లా కలెక్టర్ కు వినతులను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించడంలో వివిధ శాఖల అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలన్నారు. గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు. ప్రతీ వారం వచ్చే వినతులను ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమం లో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఆర్జిదారుల సమస్య లు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఈ నాటి ప్రజావాణి కార్యక్రమానికి 120 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని భూ సమస్యలు - 50 పెన్షన్ - 15 ఇందిరమ్మ ఇండ్లు - 18 ఇతర సమస్యలు - 37 దరఖాస్తులు ఉన్నాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్డిఓ భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.



## మేకల చోరీ కేసు నమోదు

**ఉర్కొండ జులై 28 (జనం సాక్షి) :** మేకల అపహరించిన సంఘటన మండలం లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఉర్కొండ మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన ఎల్లయ్య ఇంటి సమీపంలోని మేకల షెడ్డు నుంచి ఆదివారం అర్ధరాత్రి సుమారు 20 మేకలు చోరీకి గురైనట్టు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కృష్ణదేవ పేర్కొన్నారు.

## వైభంగా తొలి సోమవారం పూజలు


**- భక్తులతో క్రిక్కిరిన శివాలయాలు**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**

శ్రావణమాసం తొలి సోమవారం సందర్భంగా భక్తులు విశేష పూజలు నిర్వ హించారు.తొలి సోమవారం కావడంతో భక్తులు శివాలయాల్లో పరమ శివుడికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రం నారాయణపేట పట్టణంలోని లింగయ్య, భారంబావి శివాలయం, పట్టిబజార్ శివాలయం, మడి ఈశ్వరాలయం, బసవేశ్వర ఆలయల్లో భక్తులు ఉదయమే శివుడికి పాలాభి షేకం, బిల్వార్చన చేసి పూజలునిర్వహించారు. భక్తులతో శివాలయాలు కిటకిట లాదాయి.

# పిఎం జెజెబివై పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**- తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాజేష్**

**రేగోడ్ ,జులై 28 (జనంసాక్షి) :**

పిఎం జెజెబివై పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాజేష్ అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రేగోడ్ తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం రేగోడు మండలంలో ఈ పథకం కింద మెతుకు వాణి, కొండాపురం సాయిలు, వడగామ చంద్రయ్య, చెట్టుకింద విట్టల్ మర్పల్లి, తలారి సమ్మయ్య దోసపల్లి,బోయిని దుర్గయ్య చౌదర్పల్లి, వీరు వివిధ కారణాల వల్ల చనిపోవడం జరిగింది. వీరందరూ తెలంగాణ గ్రామీణ బ్యాంకు రేగోడ్ లో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకానికి సంవత్సరానికి 436 బీమా చేసుకొని ఉండడం వల్ల బీమా రూపాయలు ఒక్కొక్కరికి 2లక్షలు రూపాయలు వారి కుటుంబ సభ్యులకు నామిని అకౌంటు లో జమ చేయడం జరిగిందని తెలిపారు. బ్యాంకులలో ఉన్నటువంటి ఇన్సూరెన్స్ పథకాలను అందరూ వినియోగించుకోవాలని సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంక్ మేనేజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీబీ బ్యాంక్ మేనేజర్ రాజేష్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్, భూమయ్య, క్యాషియర్ రాకేష్, ఉదయ్, సాయిలు, ఆర్బిఐ రేగోడ్ కౌన్సిలర్స్ అజయ్ కుమా ర్, మహేశ్వర్ గౌడ్, రేగోడ్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్, కారో బర్ దత్తు, సతీష్ గౌడ్,తదితరులు పాల్గన్నారు.

# పాడి రైతుల శ్రేయస్సుయే ప్రభుత్వ లక్ష్యం



**విజయ డెయిరీ ప్రక్షాళనతో నష్టాల నుండి లాభాల వైపు పయనం**

**ఉత్పత్తుల అమ్మకాలను పెంచి రైతులకు సకాలంలో బిల్లులు చెల్లిస్తాం**

**పెండింగ్ రూ.4 ప్రోత్సాహకం అందించేందుకు కృషి చేస్తా**

**తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమైక్య విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి**

**జడ్చర్ల, జులై 28 (జనం సాక్షి):**
పాడి రైతుల శ్రేయస్సుయే ప్రభుత్వ లక్ష్యమని, విజయ డెయిరీ ప్రక్షాళనతో డైరీని నెలకు 10 కోట్ల నష్టాల నుండి రెండు కోట్ల నష్టంకి తగ్గించామని రాబోయే రెండు మూడు నెలల్లో ఆ రెండు కోట్ల నష్టాన్ని కూడా అధిగమించి విజయ డెయిరీ లాభాల్లో బాటలో నడిపిస్తూ విజయ డెయిరీ రైతులకు పాలు పోసిన వెంటనే వారికి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నుండి 100 కోట్ల రూపాయలు విడుదల చేయించి పెండింగ్ బకాయి బిల్లులను చెల్లించి రెగ్యులర్ బిల్లులు చెల్లిస్తున్నామని తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమైక్య విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. సోమవారం మిడ్జిల్ మండల పరిధిలోని బోయిన్ పల్లి గ్రామంలో పాలశీతలికరణ కేంద్రం డి.ఎం.సియులో విజయ డెయిరీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పాల సేకరణ కేంద్రాల అధ్యక్షులు, కార్యదర్శిల సర్వసభ్య సమావేశానికి అమిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాలశీతలీకరణ ఆవరణలో మొక్కలు నాటి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమిత్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం దేశంలోనే అత్యధిక ధరను రాష్ట్రంలోని విజయ డెయిరీ రైతులకు అందించిందని కానీ అదే స్థాయిలో మార్కెట్లో అమ్మ లేకపోయిందని దీంతో విజయ డెయిరీ నష్టాల్లో కూరుకుపోయిందని దీంతో రైతులకు బిల్లులు బకాయిలు పడ్డారని నెలకు రూ.10 కోట్ల నష్టానికి దారి తీసిన అని అన్నారు. తాను చైర్మన్‌గా ఎన్నికయ్యాక రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి రైతులకు పెండింగ్ బకాయిలను చెల్లించేందుకు 100 కోట్ల రూపాయలు విడుదల చేయించి వారికి పెండింగ్ బకాయిలను చెల్లించామని ప్రస్తుతం తెలంగాణలో నాలుగున్నర లక్షల లీటర్ల పాలు రైతుల నుండి సేకరణ చేస్తున్నామని కానీ అదే స్థాయిలో మార్కెట్ లో పాలను అమ్మ లేక పోతున్నామని కేవలం 3 లక్షల లీటర్లు మాత్రమే అమ్ముడపోతున్నాయని మిగతా పాలను పాల పదార్థాల తయారీకి వాడుతున్నామని తెలిపారు. ఈ తేడా పాడి రైతుల బిల్లుల చెల్లింపుపై పడుతోందని పరిస్థితి చేయి దాటకుండా ఉండేందుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటేనే పరిష్కారం దొరుకుతుందని అన్నారు. వీటితోపాటు విజయ డెయిరీ ఉత్పత్తులను మార్కెటింగ్ మెరుగుపరచడం ద్వారా పాడి రైతుల ఆదాయాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు అతి త్వరలోనే నాలుగు రూపాయల ప్రోత్సాహంతో పాటు పశువుల ఇన్సూరెన్స్ గురించి రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందిస్తుందని అన్నారు. పాల సేకరణ కేంద్రాలకు కావాల్సిన యంత్రాలను సామాగ్రిని అందించేందుకు విజయ డెయిరీ సిద్ధంగా ఉందని రైతులు ఆవుపాలను కాకుండా బర్రె పాలను అధికంగా విజయ డెయిరీకి పంపేందుకు కృషి చేయాలని, విజయ అమ్మకాలు పెరగడానికి కావలసిన సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో విజయ డెయిరీ జిఎం మధుసూదన్, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ కవిత, జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, మహబూబ్ నగర్ డిడి శ్రీనివాసులు, మేనేజర్ శ్రీనివాసులు, మండల పశువైద్యాధికారి శివరాజ్ సూపర్ వైజర్ యాదయ్య, పాల సేకరణ కేంద్రాల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వరుస ఫుడ్ పాయిజన్‌లకు సీఎం నైతిక బాధ్యత వహించాలి

## - బిఎస్పీ

**నాగర్ కర్నూల్ ఆర్సీ జూలై 28 (జనంసాక్షి):**
వరుస ఫుడ్ పాయిజన్‌లకు సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని బిఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ సోమవారం నాడు బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో ఉయ్యాల వాడలో గల మహాత్మా జ్యోతిభాఫూలే బాలికల గురుకుల పాఠశాల సందర్శనకు వెళ్ళడం జరిగింది. ఐతే ప్రిన్సిపాల్ పాఠశాల సందర్శనకు అనుమతి లేదని గేట్ తాళం వేయించారు.

ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పృధ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్ బీసమోళ్ళ యోసేఫ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్, నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ లు మాట్లాడుతూ, రాష్ట్రములోనీ సంక్షేమ గురు కులాల్లో జరుగుతున్న వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలకు సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యాశాఖకు మంత్రి లేకుండా పాలన కొనసాగి స్తున్న రాష్ట్రం తెలంగాణనే అనీ ఎద్దేవా చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాల్లో కొన్ని రోజుల వ్యవధిలోనే పెద్దకొత్తపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో, నేడు మహాత్మా జ్యోతి భాఫూలే పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగడాన్ని బిఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందనీ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, 4 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సంక్షేమ గురుకులాల జిల్లా అధికారులతో, ప్రిన్సిపాల్స్ తో మీటింగ్ చేసి ఫుడ్ పాయిజన్ లు జరగకుండా కఠినమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అట్లాగే ప్రభుత్వ వైఖరి కూడా బిఎస్పీ పార్టీ పట్ల సరిగ్గా లేదని విమర్శించారు. నిన్న అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు పాఠశాలను సందర్శిస్తే లేని రూల్స్ - బిఎస్పీ పార్టీకి ఎందుకూ అనీ ప్రశ్నించారు.



బిఎస్పీ పార్టీ బహుజనుల సంక్షేమం కోసం, బహుజన విద్యార్థుల సంక్షేమం కోసం గల్లి నుండి ఢిల్లీ దాకా పోరాడుతుందని అన్నారు. అలాంటి బిఎస్పీ పార్టీకి గురుకుల పాఠశాల సందర్శన లేకపోవడం శోచనీయం అన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు ఆధిపత్య కులాల వారివనీ, వారి పిల్లలు ఈ పాఠశాలల్లో చదవడం లేదని ఆరోపించారు. బహుజనుల పిల్లలు ఉన్న పాఠశాలల్లోకి బహుజనుల పార్టీని అనుమతించక పోవడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. బహుజన విద్యార్థులకు మెరుగైన విద్యా, వైద్యం అందే వరకూ బిఎస్పీ పార్టీ పోరాటాన్ని ఆపదని స్పష్టం చేశారు.

అవసరం ఐతే 4 నియోజకవర్గాల ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీస్‌ల ముట్టడి కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. జిల్లా ఇంచార్జ్ సి.కళ్యాణ్, జిల్లా కోశాధికారి దాస్, అచ్చంపేట అసెంబ్లీ ఇంచార్జ్ కృపానందం, అసెంబ్లీ కమిటీ ఉపాధ్యక్షులు పరుశరామ్, కోశాధికారి భాస్కర్, మండలాల అధ్యక్షులు బర్ల రాజు, రాంచందర్, నాయకులు శంకర్, శివకృష్ణ, శ్రీను, బివిఎఫ్ జిల్లా కన్వీనర్ వెంకటేష్, బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు సాయిబాబు, డివిజన్ అధ్యక్షులు రాంచందర్‌లు పాల్గొన్నారు.



# గ్లాండ్ ఫార్మా జన్య ఫౌండేషన్‌కి ఎంపిక

**- ఎంపికైన పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ**

**సంగారెడ్డి, జులై 28( జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లాలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జన్య ఫౌండేషన్ సౌజన్యంతో ఎంపిక చేసిన 64 పాఠశాలల్లో నుండి జీవశాస్త్రము (1), భౌతిక రసాయన శాస్త్రం(1) గణిత శాస్త్రాని(2)కి ఆ పాఠశాల నుండి నలుగురు ఉపాధ్యాయులను శిక్షణా జే ఎల్ ఐ బి సంబంధించిన కిట్స్ పై 6వ నుంచి 10 వ తరగతి వరకు అవసరమయ్యే టిఎల్ఎం మెటీరియల్ పైన అన్ని పాఠశాలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈనెల 28 ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు సంగారెడ్డి పట్టణంలో ని జిల్లా సైన్స్ కేంద్రం(గణిత ఉపాధ్యాయులకు), జెడ్‌పిహెచ్‌ఎస్ పోతిరెడ్డిపల్లి (సైన్సు ఉపాధ్యాయులకు) శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులందరూ శిక్షణ తర్వాత జేఎల్ఐబి కిట్స్ ద్వారా పాఠశాలలోని తరగతి గదులలో ఉపయోగించవలసిన అవసరం ఉంది. వీటన్నింటిని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా కృత్యాధార బోధన ద్వారా బోధించాలని గ్లాండ్ ఫార్మా ట్రస్టీ కె.రఘురామన్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ నుండి డిసిఇబి సెక్రటరీ లింబాజి, ఏఎంఓ బాలయ్య, డీఎస్ఓపి .సిద్దారెడ్డి, ఎంఈఓ విద్యాసాగర్, జన్య ఫౌండేషన్ ఆపరేషన్ అండ్ పార్ట్నర్షిప్ మేనేజర్ సురేందర్ కుమార్, సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ మిలాన్ నిహాలని, ప్రోగ్రాం మేనేజర్ రామకృష్ణ పుట్ట, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ బి. చిరంజీవి, ప్రోగ్రాం ఫెసిలిటీర్స్ ఎస్.కె . అక్బర్ బెల్లంకొండ రమణ, రామకృష్ణ, వెంకటేష్, సిద్దేశ్, రామ్ రెడ్డి,వినయ్ పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**- నగదు, సెల్ ఫోన్లు స్వాధీనం : మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్**

**సంగారెడ్డి, జులై 28(జనం సాక్షి)**
పేకాట స్థావరాలపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు. పక్కా సమాచారంతో సోమవారం మునిపల్లి మండలంలోని మగ్దంపల్లి గ్రామ శివారులో గల కోళ్ల ఫారం వద్ద అలాగే మేళసంఘం చౌరస్తాలోని ఒక హెూటల్ వద్ద పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం రావడంతో మునిపల్లి ఎస్సై రాజేష్ సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా మక్దూంపల్లిలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తుల వద్ద నుండి రూ. 3,860/- నగదు, ఒక మోటార్ సైకిల్, 3 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకోగా మేళ్ల సంగంలో నలుగురు వ్యక్తుల వద్ద 22,010/- నగదు, 4 సెల్ ఫోన్లను పేకాట ఆడిన ఆట ముక్కలను ఇద్దరు పంచుల సమక్షంలో సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

**పాపన్నపేట, జులై 28 (జనంసాక్షి) :**
తెలంగాణ ఓపెన్ స్కూల్ ఇంటర్ ప్రవేశాలకు ఈ నెల 31 వరకు అవకాశం ఉందని పాపన్నపేట కో ఆర్డినేటర్ రియాజ్ సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. 2025 - 26కు పది, ఇంటర్‌లో ప్రవేశాలకు అడ్మిషన్ కోసం అపరాధ రుసుం లేకుండా గడువులోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.





# మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం

డిఎస్పీ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యల ను వివరించారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 6 గంజాయి కేసులు నమోదయ్యా యని, 2023 నుంచి ఇప్పటి వరకు 23 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. అదే విధంగా గంజాయి నిర్మూలన కోసం జిల్లాలో 63 అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాను గం జాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలియజేశారు. అనంతరం మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన ప్రచార పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి ఇంచార్జి అరవింద్ కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డ్రగ్ ఇన్స్పెక్టర్ రష్మీ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బలవంతపు సేకరణ ఆపండి

నిర్వహించారు. ఆర్డిఓ రామ్చందర్ రైతులను బెదిరించడం సరైనది కాదని ఉన్నారు. బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా బేసిక్ ధరను నిర్ణయించి 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనుక బేసిక్ ధర నిర్ణయించాలి అంటే కమిషన్ వేయాలన్నారు ప్రాజెక్టు పరిధిలో భూమిని కోల్పోతున్న దాదాపు 20 గ్రామాల నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని అన్యాయంగా ప్రభుత్వం సేకరించవద్దని తమకు న్యాయమైన పరిక పరిహారం ఇవ్వాలని కోరుతున్నారని తెలిపారు.భూ నిర్వాసితుల సంఘం గౌరవ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి అధ్యక్షులు మచ్చేందర్ మాట్లాడారు. రైతులకు న్యాయమైన పరిహారం అందేదాకా ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. రైతులను ప్రలోభపరిచి మోసగించో కొద్దిమంది భూ నిర్వాసితుల చేతిలో చెక్కులు పెట్టి ఇక మేము ఇస్తున్నమంటూ ఆర్భాటాలు చేయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వముకు చిత్తశుద్ధి ఉంటే రైతుకు బహిరంగ మార్కెట్ ధర కనుగుణంగా న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అన్ని విధాలుగా వెనుకబాటుకు గురైన నారాయణపేట జిల్లాకు ప్రాజెక్టు తప్పనిసరి అవసరమని మన ప్రాంతానికి నీళ్లు అవసరమని అదే సమయంలో భూనిర్వాసితులకు కూడా సరైన న్యాయం చెల్లించాలని కోరుతున్నామని తెలిపారు. గత 14 రోజులుగా రిలే దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ ప్రసంగిస్తూ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ప్రసంగించారు. భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తామని ఉన్నారు. ఈ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి మద్దతుగా వచ్చిన పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి మద్దతు తెలిపి మాట్లాడారు. అదేవిధంగా కానుకుర్తి గ్రామ మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కాశప్ప, భూనిర్వాసితుల సంఘం జిల్లా నాయకులు టి ధర్మరాజు ,ఆంజనేయులు, సింగారం హనుమంతు, అంజప్ప ,లక్ష్మీకాంత్, కేశవ్, రవి, రాఘవేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి ,తరుణ్ , శ్రీనివాస్ రెడ్డి, మోహన్ , మహేష్ కుమార్ గౌడ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.కలెక్టర్ ధర్నా దగ్గరకు రావాలని లేదంటే కలెక్టరేట్ తామే వెళ్తామని రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతోరాస్తారోకో దగ్గరకు కలెక్టర్ గంగ్వార్ రాగ అయనకు వినతి పత్రం అందజేశారు.న్యాయమైనా పరిహారం అందివ్వాలని కోరారు.



# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

అదనపు కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదు లకు ప్రాధాన్యతనిస్తూ వెంటవెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహి ంచిన ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పిం చారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించా లని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో స్వర్ణకారులను సీఎంతో కల్పిస్తా

**- ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**కొడిపల్లి జూలై 29.(జనంసాక్షి)**



ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ అధినేత కొండోజు నరసింహ చారి ఆధ్వర్యంలో జూలై 31 వ తేదీ గురువారం రోజున హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్న సందర్భంగా సోమవారం రోజు నరసింహ చారి,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు. స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. స్వర్ణకారులకు వెండి బంగారం వ్యాపారస్తులకు ఇబ్బంది కరంగా ఉన్న 411 యాక్ట్ వలన చాలా సంవత్సరాలుగా పోలీసులతో స్వర్ణకారులు వెండి బంగారం వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలని వివరించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ స్వర్ణకారులను గత కొంతకాలంగా పోలీసులు అక్రమ దొంగ బంగారం కొన్నారు అంటూ స్వర్ణకారులను వేధిస్తున్న సందర్భాలు నా దృష్టికి గతంలో కూడా వచ్చాయన్నారు. దొంగ వద్ద బంగారం కొనని స్వర్ణకారులను పోలీసులు తీసుకెళ్లి స్వర్ణకారుల వద్ద బంగారం రికవరీ చేయడం సరికాదన్నారు. ఇట్టి విషయంపై త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని, కొండోజు నరసింహా చారి, ఆధ్వర్యంలో స్వర్ణకారులకు కల్పిస్తాను. అని హామీ ఇవ్వడం జరిగింది. నాగరాజుతో తదితరులు పాల్గొన్నారు.



# బంజరలో దారుణం

భర్త మహేష్ కొట్టాడని భవాని ఫిర్యాదు చేసింది. గత మూడు రోజుల క్రితం పెద్దమనుషుల సమక్షంలో రాజీ కుదిర్చుకొని అదివారం భవానిని తన భర్తతో అత్తగారి ఇంటికి పంపించారు. సోమవారం ఉదయం జకుల మహేష్ తన సోదరుడు జక్కుల హరీష్ ఇద్దరు కలిసి బంజర గ్రామానికి వచ్చారు. ఈ క్రమంలో అత్త, అల్లుడి మధ్య మాట మాట పెరిగి గొడవ పెద్దగా అవుతుండటంతో వజ్రమ్మ పక్కన వేరే వారి ఇంటి వద్దకు వెళ్లింది. కోపంతో అక్కడికి చేరుకున్న జక్కుల మహేష్ తన సోదరుడు జక్కుల హరీష్ ఇద్దరు కలిసి పదునైనా ఆయుధాలతో వజ్రమ్మను దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీంతో ఆధారాలను సేకరిస్తున్నారు.

## మామిడిమడ పాఠశాలను సందర్శించిన ఎంఇఒ

**ఖిల్లా, జూలై 28 (జనం సాక్షి)**



: ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని మామిడి మడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి జయశంకర్ సోమవారం సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి, ఐదవ తరగతి విద్యార్థుల చదువులపట్ల విద్యార్థుల సామర్థ్యములను పరిశీలించి, అనంతరం మధ్యాహ్నం భోజనం కూడా పరిశీలిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. ఉన్నత పాఠశాల క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శ్రీ చెన్నప్పతో కలిసి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వచ్చే పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు తీసుకు వచ్చే విధంగా చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయశంకర్ తో పాటు పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**నిజాంపేట్ జూలై 28 (జనం సాక్షి)**

నిజాంపేట్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై మధుసూదన్ రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువ పూల మాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణ మండల ఎస్టి సెల్ అధ్యక్షుడు శ్రీను, సుదర్శన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల భవనం నిర్మించాలంటూ విద్యార్థుల బహిష్కరణ

మా గ్రామంలో నూతన పాఠశాల భవనం నిర్మిస్తామని హామీ ఇస్తేనే పాఠశాల తమ పిల్లలను పంపుతామని కరాకండిగా తెలిపారు. ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన పాఠశాల భవనం పూర్తిగా చిట్టి లావస్థకు చేరుకొని ఎప్పుడు కూలుతుందోనన్న భయంతో విద్యా ర్థులు చదువులు కొనసాగిస్తున్నారని గ్రామ స్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేపిస్తే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని పిల్లల తల్లిదండ్రులు చెబుతున్నారు. నూతన పాఠశాల భవనం నిర్మిస్తే వచ్చే సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చాలామంది పిల్లలు చేరే అవకా శం ఉందని గ్రామ ప్రజలు చెబుతున్నారు. పాఠశాల నుంచి బైకాట్ చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులతో ఉపాధ్యా యులు మాట్లాడి పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు తిరిగి పాఠశాలలోకి వెళ్లారు. ఈ కార్యక్ర మంలో గ్రామ మాజీ సర్పంచ్ నగేష్, శివనంద్ గౌడ్,నర్సింలు, చాకలి సురేష్, జగన్,మల్లేశం,అంబేద్కర్ యువజన సంఘ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

